# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్ 13.04.2025

24 క్యారెట్లు 90,215.00 | కిలో వెండి 1,07,000.00 | 32 °C | సంపుటి:3 | సంచిక:172

www.vishalabharati.com




## భాగ్యనగరంలో ప్రశాంతంగా హనుమాన్ శోభాయాత్ర

- వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- సంఘటితంతోనే హిందూ రాజ్యం సాధ్యం
- హైదరాబాద్ పేరును భాగ్యనగర్‌గా మార్చాలి
- వీహెచ్‌పీ జాతీయ నేత రాంవిలాస్ వేదాంతి

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

భాగ్యనగరంలో హనుమాన్ శోభాయాత్ర ప్రశాంతంగా కొనసాగింది. గౌలిగూడ శ్రీరామ ఆలయం నుంచి ప్రారంభమైన శోభాయాత్ర కోఠి, నారాయణగూడ క్రాస్ రోడ్డు, చిక్కడపల్లి, సికింద్రాబాద్ మీదుగా తాడ్‌బండ్ హనుమాన్ దేవాలయానికి చేరుకుంది. సుమారు 12 కిలోమీటర్ల మేర సాగిన ఈ శోభాయాత్రలో వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నగర పోలీసులు 17 వేల మందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా నిఘా ఉంచారు. ఇదిలా ఉండగా, హనుమాన్ శోభాయాత్ర ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో కొనసాగుతుండగా ముస్లిం సోదరులు స్వాగతం పలికారు. అందరూ సంఘటితమైతేనే హిందూ రాజ్యం హిందువులంతా సంఘటితమైతేనే హిందూ రాజ్యం సాధ్యమవుతుందని వీహెచ్‌పీ జాతీయ నేత, మాజీ ఎంపీ రాంవిలాస్ వేదాంతి పేర్కొన్నారు. హనుమంతుడిని ఆదర్శంగా తీసుకుని హిందూ ధర్మరక్షణకు యువత

..మిగతా 2 లో

## నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్లు

- అనర్హులకు ఒక్క ఇల్లు ఇవ్వొద్దు
- అర్హులు కాకుంటే మొత్తం తిరిగి వసూలు చేస్తాం
- ఇందిరమ్మ ఇళ్ల పేరుతో దందాలు చేస్తే కేసులే
- ఇందిరమ్మ కమిటీల అనుమతితోనే లబ్ధిదారుల ఎంపిక
- అర్హుల జాబితాను మండల అధికారుల బృందం తనిఖీ చేయాలి
- ఇందిరమ్మ ఇళ్ల సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

అత్యంత నిరుపేదలు, అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు దక్కాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇళ్లపై తన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. గ్రామ స్థాయిలో లబ్ధిదారుల ఎంపికలో ఇందిరమ్మ కమిటీలు జాగ్రత్త వహించాలని.. అర్హులనే ఎంపిక చేయాలని సీఎం అన్నారు. ఇందిరమ్మ కమిటీ తయారు చేసిన జాబితాను మండల అధికారులతో కూడిన (తహశీల్దార్, ఎంపీడీవో,

..మిగతా 2 లో



# 14న భూ భారతి ప్రారంభోత్సవం..

- పైలెట్ ప్రాజెక్ట్‌గా మూడు మండలాలు
- ప్రతి మండలంలో అవగాహన సదస్సులు
- ప్రజల సలహాలు, సూచనలతో పోర్టల్ బలోపేతం..
- వెబ్‌సైట్, యాప్‌ను పటిష్టంగా నిర్వహించాలి
- అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

భూ సమస్యల పరిష్కారం, లావాదేవీలకు సంబంధించిన సమాచారం రైతులకు, ప్రజలకు సులభంగా, వేగంగా అందబాటులో ఉండేలా భూ భారతి పోర్టల్ ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. భూ భారతిని సోమవారం ప్రారంభించనున్న నేపథ్యంలో తన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. భూ భారతి ప్రారంభోత్సవం అనంతరం తెలంగాణలోని మూడు మండలాలను పైలెట్ ప్రాజెక్టులుగా ఎంపిక చేసుకొని వాటిలో కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రజలకు, రైతులకు భూ భారతిపై అవగాహన కల్పించాలని సీఎం సూచించారు. ఆయా సదస్సుల్లో ప్రజల నుంచి వచ్చే సందేహాలను

..మిగతా 2 లో

## రాష్ట్రపతికి సుప్రీంకోర్టు డెడ్‌లైన్

- రాజ్యాంగ చరిత్రలో తొలిసారి కీలక పరిణామం
- రాష్ట్రాల బిల్లులపై 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలి
- లేదంటే న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చు
- తమిళనాడు వివాదంలో సుప్రీంకోర్టు కీలక తీర్పు
- గవర్నర్ల నిష్క్రియపైనా న్యాయ సమీక్ష..
- ఆ అధికారం తమకు ఉందన్న ధర్మాసనం




విశాలభారతి, నేషనల్ బ్యూరో:

రాష్ట్రపతి పరిశీలన కోసం గవర్నర్లు పంపే బిల్లులను ఉద్దేశించి సుప్రీంకోర్టు సంచలన తీర్పును ఇచ్చింది. గవర్నర్లు

..మిగతా 2 లో

## పూనకాలు లోడింగ్..

- అరుపులు, కేకలతో దద్దరిల్లిన ఉప్పల్ స్టేడియం
- విధ్వంసక సెంచరీతో పంజాబ్‌ను ఓడించిన అభిషేక్
- 9 బంతులు మిగిలుండగానే సన్‌రైజర్స్ విజయం
- రాణించిన హెడ్, హర్షల్



విశాలభారతి, స్పోర్ట్స్ బ్యూరో:

ఐపీఎల్ 2025 లో సన్ రైజర్స్ హైదరాబాద్ అద్భుతం చేసింది. అసాధారణ లక్ష్యాన్ని అలవోకగా ఛేదించి ప్రత్యర్థి పంజాబ్ కు ఊహించని షాక్ ఇచ్చింది. ఉప్పల్ వేదికగా శనివారం (ఏప్రిల్ 12) పంజాబ్ కింగ్స్ పై జరిగిన హై స్కోరింగ్ మ్యాచ్ లో 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. భారీ స్కోర్ కళ్ళముందు ఉన్నా.. అభిషేక్ శర్మ (55 బంతుల్లో 14 ఫోర్లు.. 10 సిక్సర్లతో 141) ఊర మాస్ ఉతుకుడుతో మ్యాచ్ ఏకపక్షం అయిపోయింది. మొదట బ్యాటింగ్ చేసిన పంజాబ్

..మిగతా 3 లో

## యువ వికాసానికి 14 లక్షలకు పైగా అర్జీలు

- రేపటితో ముగియనున్న గడువు
- అనంతరం కేటగిరీల వారీగా విభజన
- యూనిట్ల మంజూరుకు 16న బ్యాంకర్లతో సమావేశం?
- గడువు పెంచాలని సీఎస్‌కు వినతి




విశాలభారతి, స్టేట్ బ్యూరో:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా

..మిగతా 3 లో

## వనజీవి రామయ్య కన్నుమూత

- గుండెపోటుతో శనివారం వేకువజామున కన్నుమూత
- మొక్కలు నాటే యజ్ఞంలో ముగిసిన ఓ గొప్ప శకం
- ధరిత్రి ముద్దుబిడ్డను కోల్పోయామని ప్రముఖుల నివాళి
- ప్రకృతి ప్రేమికుడన్న ప్రధాని మోడీ
- తెలంగాణకే వన్నె తెచ్చారు: సీఎం రేవంత్



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ప్రఖ్యాత పర్యావరణ పరిరక్షకుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన..

..మిగతా 2 లో

## బీఆర్ఎస్ సభకు పోలీసుల అనుమతి

- సమాచారం ఇవ్వనందునే జాప్యం
- అనుమతి పత్రాన్ని అందించిన ఏసీపీ



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

బీఆర్ ఎస్ రజతోత్సవ సభ నిర్వహణకు పోలీసులు అనుమతి ఇచ్చారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి శివారులో ఈ నెల 27న నిర్వహించ తలపెట్టిన సభ అనుమతి కోసం మార్చి 28న బీఆర్ఎస్ నాయకులు పోలీసులకు దరఖాస్తు చేసుకున్నారు. సభకు సంబంధించిన పూర్తి సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరగా సకాలంలో ఇవ్వకపోవడంతో అనుమతిలో జాప్యం జరిగింది. ఈ నెల 10వ తేదీ

..మిగతా 2 లో

## ఐసీఐసీఐ నుంచి రుణం తీసుకోలేదు



- కంచె గచ్చిబౌలి భూములు టీజీఐఐసీవే
- బాండ్ల రూపంలోనే నిధులు సేకరించాం
- పర్యావరణంపై బీఆర్ఎస్‌ది ద్వంద్వ వైఖరి
- సచివాలయం నిర్మించినప్పుడు 207 ప్రధాన చెట్లను నరికేశారు
- మంత్రి శ్రీధర్‌బాబు ఆగ్రహం



విశాలభారతి, స్టేట్ బ్యూరో :

తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (టీజీఐఐసీ) బాండ్లను వేలానికి పెడితే కొన్ని కంపెనీలు కొనుగోలు చేసి, ఆ సొమ్మును ఐసీఐసీఐ బ్యాంకులో డిపాజిట్ చేశాయని, ఆ బ్యాంకు నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి రుణం తీసుకోలేదని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టంచేశారు. ఆర్‌బీఐ నిబంధనలు పాటించకుండా రూ.10 వేల కోట్లు తెచ్చామంటూ కేటీఆర్ ఆరోపించారని, ఎవరైనా బాండ్ల విక్రయం ద్వారా నిధులు సేకరిస్తే

..మిగతా 2 లో



## దేశంలో ఉగ్ర దాడులు జరగొచ్చు

- రాష్ట్రాలకు కేంద్రం హై అలర్ట్
- కేంద్రాన్ని హెచ్చరించిన నిఘా సంస్థలు
- తహవ్వుర్ రాణా అరెస్టు నేపథ్యంలో అలర్ట్‌లు

..మిగతా 3 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
13.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


# బీఆర్ఎస్ సభకు పోలీసుల అనుమతి

మొదటి పేజీ తరువాయి



అర్ధరాత్రి దాటిన తర్వాత సభకు సంబంధించి పోలీసులు అడిగిన సమాచారం ఇచ్చారు. వాటిని పరిశీలించి కొన్ని షరతులతో అనుమతి ఇచ్చారు. శనివారం రాత్రి ఏసీపీ తిరుమల్ అనుమతి పత్రాన్ని మాజీ ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, వినయ్‌భాస్కర్, వొడితల సతీష్‌లకు అందించారు.



# 14న భూ భారతి ప్రారంభోత్సవం..

మొదటి పేజీ తరువాయి

నివృత్తి చేయాలన్నారు. అనంతరం రాష్ట్రంలోని ప్రతి మండలంలోనూ కలెక్టర్ల ఆధ్వర్యంలో సదస్సులు నిర్వహించాలని సీఎం ఆదేశించారు. ప్రజలు, రైతులకు అర్థమయ్యేలా, సులభమైన భాషలో పోర్టల్ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పోర్టల్ బలోపేతానికి ప్రజల నుంచి వచ్చే సలహాలు, సూచనలు స్వీకరిస్తూ ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. వెబ్ సైట్‌తో పాటు యాప్‌ను పటిష్టంగా నిర్వహించాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శులు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం జాయింట్ సెక్రటరీ సంగీత సత్యనారాయణ, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, రెవెన్యూ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాష్, సీసీఎల్ఏ కార్యదర్శి మకరంద్ తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్లు

మొదటి పేజీ తరువాయి

ఇంజినీర్) బృందం క్షేత్ర స్థాయికి వెళ్లి తనిఖీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎవరైనా అనర్హులకు ఇల్లు దక్కినట్లయితే తక్షణమే దానిని ఇందిరమ్మ కమిటీకి తెలియజేసి ఆ స్థానంలో మరో అర్హునికి ఇల్లు మంజూరు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఎవరైనా దందాలు చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే కేసులు నమోదు చేయాలన్నారు. అనర్హులు ఎవరైనా ఇల్లు దక్కించుకొని నిర్మించుకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం పాటు వారు పొందిన మొత్తాన్ని వసూలు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుకు మంజూరైన ఇంటికి అతని సౌలభ్యం ఆధారంగా అదనంగా 50 శాతం మేర నిర్మించుకునే అవకాశం కల్పించాలని సీఎం అన్నారు. లబ్ధిదారుకు ఆర్థికపరమైన ఊరట లభించేందుకుగానూ సిమెంట్, స్టీల్ తక్కువ ధరలకు అందేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. సమీక్షలో రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం ప్రధాన కార్యదర్శులు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం జాయింట్ సెక్రటరీ సంగీత సత్యనారాయణ, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# భాగ్యనగరంలో ప్రశాంతంగా హనుమాన్ శోభాయాత్ర

మొదటి పేజీ తరువాయి

కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు. దేశంలోనే కాకుండా ప్రపంచమంతా హిందూ జీవన విధానానికి అలవాటు పడుతున్నారని చెప్పారు. అయోధ్యలో రామమందిర నిర్మాణంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్ల మంది హిందువుల కల సాకారమైందన్నారు. హైదరాబాద్ నగరం పేరును భాగ్యనగర్‌గా మార్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపీ ఈటల రాజేందర్, భాజపా ఎమ్మెల్సీ అభ్యర్థి గౌతమ్‌రావు, వీహెచ్‌పీ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ, బజరంగ్‌దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు, పగుడాకుల బాలస్వామి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. కాగా, గౌలిగూడ రామ మందిరం నుంచి ప్రారంభమైన శోభాయాత్ర వివిధ



ప్రాంతాల మీదుగా తాడ్‌బండ్ దేవాలయం వరకు కొనసాగింది. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# వనజీవి రామయ్య కన్నుమూత

మొదటి పేజీ తరువాయి

పరిస్థితి విషమించడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన స్వస్థలం ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామం. రామయ్య కోటికి పైగా మొక్కలు నాటి రికార్డ్ సృష్టించాడు.

చిన్నప్పటి నుండి 'చెట్లను పెంచండి' అనే నినాదంతో ప్రజల్లో చైతన్యం నింపుతూ.. స్వయంగా మొక్కలు నాటుతూ పర్యావరణానికి విశేషమైన సేవ చేసిన దరిపల్లి రామయ్య అలియాస్ వనజీవి రామయ్య మరణం ఆయన కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఆయన మృతి పట్ల ప్రకృతి ప్రేమికులు, పలు రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాల్ పర్యావరణ మార్పులని వనజీవి రామయ్య తరచూ చెబుతుండేవారు. దీనికి పరిష్కారం ఉన్న అడవులను సంరక్షించడంతో పాటు.. ప్రతి ఒక్కరూ కొత్తగా మొక్కలు నాటడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించడమే అని ఆయన బలంగా విశ్వసించారు. ఈ దిశగా ఆయన అవిశ్రాంతంగా కృషి చేశారు. తన జీవితాన్నే పర్యావరణ పరిరక్షణకు అంకితం చేసిన వనజీవి రామయ్య, తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారు. ఆయన చేసిన కృషికి గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయనను 2017లో పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది.



వనజీవి రామయ్య కేవలం మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం మాత్రమే కాకుండా.. పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి అనేక అవగాహన కార్యక్రమాలను కూడా నిర్వహించారు. ఆయన మాటలు సూటిగా ప్రజల హృదయాలకు తాకేవి. ఆయన మరణం పర్యావరణ ఉద్యమానికి ఒక తీరని లోటు అని చెప్పవచ్చు. ఆయన ఆశయాలను కొనసాగించడం ద్వారానే మనం ఆయనకు నిజమైన నివాళి అర్పించగలం. రామయ్య చూపిన బాటలో నడుస్తూ.. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడానికి, పర్యావరణాన్ని కాపాడుకోవడానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆయన జ్ఞాపకాలు ఎప్పటికీ మన హృదయాల్లో నిలిచి ఉంటాయి.

**యువతకు స్ఫూర్తిదాయకం: ప్రధాని మోదీ**

లక్షల సంఖ్యలో మొక్కలను నాటడానికి, వాటిని సంరక్షించడానికి వనజీవి రామయ్య తన జీవితాన్ని అంకితమిచ్చారు. వనజీవి జీవన విధానం యువతలో మరింత సుస్థిరమైన హరితగ్రహాన్ని నిర్మించాలనే తపనను ప్రేరేపిస్తూనే ఉంటుంది.

**సమాజాన్ని ప్రభావితం చేశారు: సీఎం రేవంత్**

ప్రకృతి, పర్యావరణం లేనిదే మానవ మనుగడ లేదనే సిద్ధాంతాన్ని వనజీవి రామయ్య బలంగా నమ్మారు. ఒక వ్యక్తిగా మొక్కలు నాటడం ప్రారంభించి మొత్తం సమాజాన్ని ప్రభావితం చేశారు.

**నేటి తరానికి ఆదర్శప్రాయులు: చంద్రబాబు**

పర్యావరణ పరిరక్షణకు కోటి మొక్కలు నాటిన వనజీవి రామయ్య కృషి స్ఫూర్తిదాయకమైంది. నేటి తరానికి ఆయన ఆదర్శప్రాయులు.

**పచ్చదనం ప్రాధాన్యం చాటారు: కేసీఆర్**

వనజీవి రామయ్య... వృక్షో రక్షతి రక్షితః అనే నినాదాన్ని తన శరీరంలో భాగం చేసుకొని కోటికిపైగా మొక్కలను నాటారు. ప్రపంచానికి పచ్చదనం ప్రాధాన్యాన్ని చాటిచెప్పారు.

# ఐసీఐసీఐ నుంచి రుణం తీసుకోలేదు

మొదటి పేజీ తరువాయి

నిబంధనలకు విరుద్ధం అవుతుందా అని ప్రశ్నించారు. ఈ మేరకు శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మంత్రి మాట్లాడుతూ... "బాండ్లను టీజీఐఐసీ జారీ చేసింది. సెబీ నిబంధనలకు అనుగుణంగా వాటిని వేలం వేయగా 37 కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి ఐసీఐసీఐ బ్యాంకులో నిధులు జమచేస్తే అవి ఆ బ్యాంకు ఇచ్చిన రుణాలు ఎలా అవుతాయి? విదేశీ పెట్టుబడిదారులు కూడా ఈ బాండ్లను కొన్నారు. రూ.10 వేల కోట్లు ఎటుపోయాయని కేటీఆర్ అడుగుతున్నారు. మేం రూ.8,476 కోట్లు సేకరించగా... వాటికి కొంత కలిపి రుణమాఫీకి రూ.2,146 కోట్లు, రైతుభరోసాకు రూ.5,463 కోట్లు, సన్న బియ్యం బోనస్ చెల్లింపులకు రూ.947 కోట్లు ఖర్చు చేశాం. ఇలా రైతుల సంక్షేమానికి ఖర్చు చేయమంటారా... వద్దా? అనేది బీఆర్ఎస్ చెప్పాలి. పైగా మేం 9.35% వడ్డీతోనే నిధులు సేకరించాం. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం భారాస ప్రభుత్వం 10.9% వడ్డీకి రుణాలు తీసుకుంది.

**ఏఐ వీడియోలతో దుష్ప్రచారం..**

పారదర్శకంగా టెండర్లు పిలిచి సెబీలో రిజిస్టర్ అయిన 'ట్రస్ట్ ఇన్వెస్ట్‌మెంట్, అడ్వయిజర్స్ ప్రైవేటు లిమిటెడ్' అనే సంస్థను మర్చంట్ బ్యాంకర్‌గా నియమించాం. ఈ సంస్థకు నిబంధనల ప్రకారం ప్రొఫెషనల్ రుసుం చెల్లిస్తే కేటీఆర్ తప్పు పడుతున్నారు. గత బీఆర్ఎస్ పాలనలో అదే సంస్థకు పనేమీ జరగకున్నా.. రూ.10 కోట్లను ప్రొఫెషనల్ రుసుంగా చెల్లించారు. అది సరైందా? మరి... అదే సంస్థకు అదే పద్ధతిలో రుసుం చెల్లించి బాండ్ల విక్రయం ద్వారా మా ప్రభుత్వం నిధులు సేకరిస్తే తప్పా? ఏదో ఒక నెపం మోపి అభివృద్ధిని అడ్డుకోవాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తూ రాష్ట్ర సంక్షేమానికి నిరోధకంలా తయారైంది. కంచ గచ్చిబౌలి భూముల అంశంపై రాజకీయం చేయబోయారు. ఏఐని ఉపయోగించి బోగస్ చిత్రాలను, వీడియోలను రూపొందించి దుష్ప్రచారం చేశారు. వైజాగ్‌లో ఒకరి ఇంటి ముందుకు వచ్చిన వన్యప్రాణిని కంచ గచ్చిబౌలిలో వచ్చినట్లు బోగస్ చిత్రం తయారు చేయించారు. తొమ్మిదేళ్ల క్రితం రాజస్థాన్‌లో చనిపోయిన జింకను ఈ భూముల్లో చనిపోయినట్లు యానిమేటెడ్ చిత్రాన్ని రూపొందించారు. ఏనుగు ఉన్నట్లు చూపారు. అసలు సెంట్రల్ వర్సిటీ ప్రాంతంలో ఏనుగు ఉంటుందా? ఏనుగులు వెళుతుంటే వాటి వెనుక పొక్లెయిన్లు వస్తున్నట్లు ఏఐతో చిత్రాలను రూపొందించారు. మేం చట్టాన్ని అతిక్రమిస్తే ప్రతిపక్ష పార్టీ ఎత్తిచూపాలి. కానీ, ఏఐతో బోగస్ చిత్రాలను సృష్టించి, వాటిని సోషల్ మీడియాలో పెట్టి పర్యావరణవేత్తలను రెచ్చగొట్టారు.



**రూ.5,200 కోట్ల విలువైన భూమిని రూ.30 వేల కోట్ల విలువైందిగా ప్రభుత్వం చూపిందని కేటీఆర్ అంటున్నారు. కానీ, సీబీఆర్ఐ అనే అంతర్జాతీయ రియల్‌ఎస్టేట్ అధ్యయన సంస్థ ఈ భూముల విలువను రూ.20,563 కోట్లుగా నిర్ధారించింది. పట్టా పాసుపుస్తకాలు లేకుండా వర్సిటీ భూములను టీజీఐఐసీకి ఎలా మార్చారని కేటీఆర్ అంటున్నారు. టీజీఐఐసీకి భూములిచ్చినా పాసుపుస్తకాలు ఇవ్వరు. భారాస పాలనలో ఫార్మాసిటీ కోసమంటూ రెవెన్యూ శాఖ నుంచి టీజీఐఐసీకి 6,400 ఎకరాలను కేటాయించారు. అప్పుడు వాటికి పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చారా? అని ప్రశ్నించారు.**





# రాష్ట్రపతికి సుప్రీంకోర్టు డెడ్‌లైన్

మొదటి పేజీ తరువాయి

పంపిన బిల్లులపై రాష్ట్రపతి 3నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని తెలిపింది. బిల్లుల గడువును నిర్దేశిస్తూ సుప్రీంకోర్టు ఈ తరహా తీర్పునివ్వడం ఇదే తొలిసారి. తమిళనాడు శాసనసభ ఆమోదించిన 10 బిల్లులను ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ఆమోదించకుండా నెలల తరబడి తన వద్దే ఉంచుకోవడం సరికాదని ఏప్రిల్ 8న స్పష్టంచేసిన సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పులో కీలకమైన అంశాలను పొందుపరిచింది. 415 పేజీలున్న తీర్పు ప్రతిని శుక్రవారం రాత్రి సుప్రీంకోర్టు తన వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ఆ తీర్పులో జస్టిస్ జేపీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం కీలక సూచనలు చేసింది. పరిశీలన కోసం గవర్నర్లు పంపిన బిల్లులపై 3 నెలల్లోపే రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవాలని సూచించింది. ఒక వేళ మూడు నెలల వ్యవధి దాటి ఏదైనా ఆలస్యం జరిగితే అందుకు గల కారణాలను సంబంధిత రాష్ట్రాలకు తెలపాలని ధర్మాసనం తేల్చి చెప్పింది. రాష్ట్రాలు సైతం గవర్నర్లు, రాష్ట్రపతికి సహకరించాలని, బిల్లులపై వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని సూచించింది.

రాష్ట్రపతి, గవర్నర్లు బిల్లులను ఆమోదించకుండా నిలిపి ఉంచితే వారి చర్యలపై న్యాయసమీక్షకు అవకాశం ఉందని ధర్మాసనం తెలిపింది. బిల్లులను రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే గవర్నర్లు తీసుకోవాల్సిన అత్యధిక గడువు ఒక నెల మాత్రమేనని ధర్మాసనం స్పష్టంచేసింది. మంత్రి మండలి సిఫార్సు లేకుండా బిల్లును గవర్నర్ ఆమోదించకుండా నిలిపేస్తే ఆ బిల్లును 3 నెలల్లోగా శాసనసభకు తిరిగి పంపాలని సూచించింది.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం బిల్లులకు ఆమోదం తెలపడానికి గవర్నర్లకు నిర్దిష్ట కాలపరిమితి లేదని సుప్రీంకోర్టు తెలిపింది. అయితే స్పష్టమైన కాలపరిమితి లేదని రాష్ట్రాల శాసనసభలు ఆమోదించిన బిల్లులపై నిర్ణయం తీసుకోకుండా ఇష్టమొచ్చినట్లు వ్యవహరించడానికి కూడా వీలు లేదని ధర్మాసనం పేర్కొంది. ఈ తీర్పు ప్రతిని అన్ని రాష్ట్రాల హైకోర్టులకు, ప్రధాన కార్యదర్శులకు పంపించాలని సుప్రీం కోర్టు రిజిస్ట్రీని ఆదేశించింది.

**రాజ్యాంగ చరిత్రలో తొలిసారి ఆదేశాలు..**

సుప్రీం ఇచ్చిన ఈ తీర్పుపై నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న 10 చట్టాలను నోటిఫై చేసి గెజిట్ నొటిఫికేషన్ జారీ చేసింది. రాజ్యాంగ చరిత్రలో ఇలా జరగడం ఇదే మొదటిసారి. అసెంబ్లీలో ఆమోదించిన బిల్లులను తమిళనాడు ప్రభుత్వం గవర్నర్ ఆర్ఎన్ రవికి పంపించింది. అయితే వాటిపై ఆయన ఎలాంటి సమాధానం ఇవ్వకుండా వాటిని తనవద్దే ఉంచేసుకుంటున్నారని ప్రభుత్వం ఆరోపణలు గుప్పించింది. అనంతరం ఇదే విషయంపై 2023లో సుప్రీంకోర్టు పిటిషన్ దాఖలు చేసింది. బిల్లుల్ని సమ్మతించకపోవడం, పునఃపరిశీలించాలని సూచిస్తూ వెనక్కి కూడా పంపడం లేదని సుప్రీంకు తమిళనాడు నివేదించింది. తిరిగి వచ్చిన బిల్లులను రెండోసారి ఆమోదించినా ఆయన తీరు మార లేదంటూ పిటిషన్‌లో పేర్కొంది. దీనిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం ఇటీవల సంచలన తీర్పు ఇచ్చింది.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

ఆదివారం,
13.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## తెలంగాణ పిటిషన్ కొట్టేయండి..

విశాలభారతి, స్టేట్ బ్యూరో: ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం మేరకు శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల్లో 15 ఔట్‌లెట్లను తెలంగాణ, ఏపీలు వెంటనే తమకు అప్పగించాలని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ) కోరింది. ప్రాజెక్టుల అప్పగింతను వ్యతిరేకిస్తూ తెలంగాణ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను కొట్టేయాలని విజ్ఞప్తి చేసింది. ప్రాజెక్టులను బోర్డుకు అప్పగించాలని కోరుతూ కేంద్రం జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని, ప్రాజెక్టులవారీగా నీటి కేటాయింపులు చేయకుండా అప్పగించడం సరికాదని పేర్కొంటూ తెలంగాణ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసింది. ఇందులో ప్రతివాదిగా కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ, కేఆర్ఎంబీలను పేర్కొంది. ఈ రెండింటి తరఫున బోర్డు.. సుప్రీంకోర్టులో శుక్రవారం కౌంటర్ దాఖలు చేసింది. రెండు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం మేరకు శ్రీశైలం, నాగార్జునసాగర్‌లలో 15 ప్రాధాన్య ఔట్‌లెట్లను బోర్డుకు అప్పగించాలి. తెలంగాణ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను కొట్టేయాలని కౌంటర్‌లో కృష్ణా నదీ యాజమాన్య బోర్డు పేర్కొంది.



## శ్రీ సంతోషిమాత ఆలయ అభివృద్ధికి యామా పురుషోత్తం సేవలు మరువలేనివి

సూర్యాపేట,విశాలభారతి: సూర్యాపేట శ్రీ సంతోషిమాత దేవాలయం నిర్మాణం,అభివృద్ధి లో యామా పురుషోత్తం సేవలు మరువ లేనివి అని శ్రీ సంతోషిమాత దేవాలయం ప్రధాన కార్యదర్శి బ్రాహ్మండ్ల పల్లి మురళీధర్ తెలిపారు.శనివారం శ్రీ సంతోషి మాత దేవాలయం గౌరవ సలహా దారులు యామా పురుషోత్తం (86) వయో వృద్ధాప్యం లో శివైక్యం చెందారు. ఈ సందర్భంగా బొడ్రాయి బజార్ లోని ఆయన నివాసం ఆయన పార్థీవ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ గత 40 ఏండ్లుగా శ్రీ సంతోషిమాత అమ్మవారిని నిత్యం కొలుస్తూ పూజలు చేస్తున్నారని తెలిపారు.సూర్యాపేట లో దేవాలయం నిర్మాణం జరుగ పూర్వం వారి సతీమణి రుక్మిణమ్మ అమ్మవారి ఉపాసకులు గా ఉండి పూజలు నిర్వహించే వారని తెలిపారు. ప్రతి శుక్రవారం ఎంతో మంది భక్తులు వారి నివాసం కు వచ్చే వారనీ గుర్తు చేశారు.1991 లో సూర్యాపేట లో దేవాలయ నిర్మాణం జరుగుతున్న నాటి నుండి నేటి వరకు ఆలయ అభివృద్ధికి పురుషోత్తం ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఆయన లేని లోటు పూడ్చలేనిదనీ తెలిపారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.వీరి వెంట దేవాలయ అన్నదాన నిర్వాహకులు దేవర శెట్టి సోమయ్య, కమిటి సభ్యులు బ్రాహ్మండ్ల పల్లి శివ ప్రసాద్ దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తో పాటు ఆయన కుమారుడు యమా వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

# ఎన్నికల ముందు వికలాంగులకు, వృద్ధులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- వికలాంగుల హక్కుల పోరాట సమితి
- జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ అందే రాంబాబు



సూర్యాపేట,విశాలభారతి: ఎన్నికల హామీలలో భాగంగా వికలాంగుల పెన్షన్ 4 వేల నుండి 6 వేలు పెంచుతామని, ఇతర సామాజిక పెన్షన్లు రూ 2,016 నుండి 4, 016 పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 17 నెలలు గడుస్తున్నప్పటికి అమలు చేయకపోవడం సమంజసం కాదని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ అందే రాంబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం కాసిం అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ నందు జిల్లా ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం సూర్యాపేట వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చింత సతీష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ అందే రాంబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం కాసింలు హాజరై మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు పెన్షన్ పెంచాలని, ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని, వికలాంగులకు బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలని , స్థానిక సంస్థలలో 7 శాతం రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని ,వికలాంగులకు స్వయంఉపాధి క్రింద రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు కార్ల విజయరావు, మహిళా రాష్ట్ర నాయకురాలు రావి స్నేహలతచౌదరి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి బాబా,జిల్లా ఉపాధ్యక్షులు చింత సాంబయ్య, జిల్లా కార్యదర్శి మిద్దె సైదులు, జిల్లా సీనియర్ నాయకులు తిప్పర్తి బిక్షం, నూకపంగు గురవయ్య, నాయకులు ములకలపల్లి సైదులు, ఇంద్ర పెల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## లక్ష కిలోమీటర్ల మాభూమి రథయాత్రను విజయవంతం చేయండి

తిరుమలగిరి, విశాలభారతి: సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీ ప్రాంతంలో తెలంగాణలో బీసీ,ఎస్సీ, ఎస్టీ ల రాజ్యస్థాపనకై, ప్రజా సమస్యల పరిష్కారం కొరకు, ప్రభుత్వంపై పోరాటానికై ధర్మసమాజ్ పార్టీ అధినేత డాక్టర్ విశారదన్ మహారాజ్ చేస్తున్నటువంటి ఒక లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర కరపత్రాన్ని పూలే చౌరస్తాలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా ప్రచార కమిటీ సభ్యులు పేరాల శ్రీనివాస్ మహారాజ్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14 నాడు అదిలాబాద్, డైట్ కాలేజ్ గ్రౌండ్ లో ప్రారంభమయ్యే సభకు మండల కేంద్రం నుండి వివిధ ప్రజా సంఘాల నాయకులు, అగ్రకుల ప్రజాస్వామిక వాదులు, వివిధ పార్టీలలో పనిచేస్తున్నటువంటి మేధావులు, విద్యావంతులు అందరూ డాక్టర్ విశారదన్ మహారాజ్ చేస్తున్నటువంటి మాభూమి రథయాత్ర కార్యక్రమానికి స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ సభ్యులు జనగం సోమయ్య,ననుబాల మల్లయ్య యాదవ్, చారి ,బుషిపాక సైదులు తదితరులు పాల్గొన్నారు.




## యువ వికాసానికి 14 లక్షలకు పైగా అర్జీలు

మొదటి పేజీ తరువాయి

ప్రారంభించిన రాజీవ్ యువవికాసం పథకానికి దరఖాస్తులు భారీగా వస్తున్నాయి. దరఖాస్తు గడువు ఈ నెల 14తో ముగియనుండగా.. శనివారం నాటికి దాదాపు 14 లక్షలకు పైగా అర్జీలు వచ్చినట్లు తెలిసింది. దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన వెంటనే కేటగిరీలు, కార్పొరేషన్లు, సమాఖ్యల వారీగా వాటిని విభజించనున్నారు. ఈ నెల 16న బ్యాంకర్లతో సమావేశమై యూనిట్ల మంజూరు, రుణాలు తదితర అంశాలపై చర్చించేందుకు కార్యాచరణ రూపొందించనున్నట్లు సమాచారం. ఈ పథకానికి దరఖాస్తు చేసేందుకు అవసరమైన కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం మార్చి 24నుంచి ఏప్రిల్ 11 వరకు రాష్ట్రవ్యాప్తంగా మీసేవ కేంద్రాల ద్వారా రెవెన్యూ కార్యాలయాలకు 13.98 లక్షల దరఖాస్తులు వచ్చాయి. తక్కువ సమయంలో భారీగా దరఖాస్తులు రావడం మీసేవ చరిత్రలో రికార్డుగా మారింది. గత 15 రోజుల్లో 11.34 లక్షల అర్జీలను అధికారులు ఆమోదించారు. శుక్రవారం (ఏప్రిల్ 11) నాటికి ఇంకా 2.64 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది.

రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు గడువును ఈ నెలాఖరు వరకు పెంచాలని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కోరింది. సంఘం రాష్ట్ర కార్యదర్శి జె.లింగంగౌడ్ నేతృత్వంలో నేతలు సీఎస్ శాంతికుమారిని శనివారం ఆమె కార్యాలయంలో కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. దరఖాస్తుకు అవసరమైన ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం జరుగుతోందని, సర్వర్ డౌన్ కావడంతో పాటు ఇతర సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. వీటికి తోడు వరుస సెలవులను పరిగణనలోకి తీసుకొని గడువు పొడిగించాలని కోరారు.

## దేశంలో ఉగ్ర దాడులు జరగొచ్చు

- రాష్ట్రాలకు కేంద్రం హై అలర్ట్
- కేంద్రాన్ని హెచ్చరించిన నిఘా సంస్థలు
- తహవ్వుర్ రాణా అరెస్టు నేపథ్యంలో అలర్టులు



విశాలభారతి, నేషనల్ బ్యూరో: భారత్‌లో ఉగ్రదాడులు జరగవచ్చని నిఘా సంస్థలు హెచ్చరికలు చేశాయి. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు దాడులకు దిగవచ్చని హెచ్చరించాయి. ఇప్పటికే రైల్వేశాఖను అప్రమత్తం చేశాయి. డ్రోన్, ఐఈడీతో ఉగ్రవాదులు దాడులు చేసే అవకాశం ఉందని వెల్లడించాయి. నదీమార్గాల ద్వారా తీవ్రవాదులు చొరబడవచ్చని చెప్పాయి. 26/11 ముంబయి దాడుల్లో కీలక కుట్రదారు అయిన తహవ్వుర్ రాణాను అమెరికా నుంచి భారత్‌కు తీసుకువచ్చి విచారిస్తోన్న తరుణంలో ఈ అలర్ట్ రావడం గమనార్హం.

2008 నవంబర్ 26న 10 మంది పాకిస్థానీ ఉగ్రవాదులు సముద్రమార్గం ద్వారా ముంబయికి చేరుకొని మారణహోమం సృష్టించారు. సీఎస్ఎంటీ, ఒబెరాయ్ ట్రైడెంట్, తాజ్ హోటల్ తదితర ప్రాంతాల్లో గన్స్‌తో, బాంబులతో దాడులకు పాల్పడ్డారు. నవంబర్ 29 వరకు ఈ మారణహోమం కొనసాగింది. ఈ ఉగ్రదాడుల్లో 18 మంది భద్రతా సిబ్బంది సహా 166 మంది ప్రాణాలు కోల్పోగా, అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. ఉగ్రవాదులతో పోరాడుతూ అప్పటి యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్) చీఫ్ హేమంత్ కర్కరే, ఆర్మీ మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్, ముంబయి అదనపు పోలీస్ కమిషనర్ అశోక్ కామ్టే, సీనియర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ విజయ్ సలాస్కర్‌లు అమరులయ్యారు. కాగా రాణా పాకిస్థాన్ మూలాలున్న కెనడా జాతీయుడు. డేవిడ్ హెడ్లీతోపాటు 26/11 ముంబయి దాడుల్లో కీలక సూత్రధారిగా ఉన్నాడు.

జమ్మూలోని అఖ్నూర్ సెక్టార్‌లోని నియంత్రణ రేఖ (ఎల్ఓసీ) వద్ద, భారత్‌లోకి చొరబడే ప్రయత్నం చేసిన ఉగ్రవాదులను భద్రత దళాలు సమర్థవంతంగా అడ్డుకున్నాయి. అయితే ఉగ్రవాదులను నిరోధించే క్రమంలో ఇండియన్ ఆర్మీకి చెందిన జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ (జేసీఓ) సుబేదార్ కుల్దీప్ సింగ్ అమరుడైనట్లు అధికారులు తెలిపారు. "దేశంలోకి చొరబడాలనే ఉగ్రవాదుల ప్రయత్నాన్ని సుబేదార్ కుల్దీప్ సింగ్, అతని బృందం భగ్నం చేసింది. ఈ ప్రయత్నంలో కుల్దీప్ సింగ్ అమరులయ్యారు. ఈ దుఃఖ సమయంలో మేము వారి కుటుంబానికి సంఘీభావం తెలియజేస్తున్నాం." అని జమ్మూకు చెందిన వైట్ నైట్ కార్ప్స్, XVI కార్ప్స్ ట్వీట్ చేసింది.



# పూనకాలు లోడింగ్..

మొదటి పేజీ తరువాయి

నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 245 పరుగుల భారీ స్కోర్ చేసింది. లక్ష్య ఛేదనలో సన్ రైజర్స్ 18.3 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 247 పరుగులు చేసి గెలిచింది.

246 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సన్ రైజర్స్ హైదరాబాద్ కు ఓపెనర్లు ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ వీర ఉతుకుడు ఉతుకుతూ తొలి వికెట్ కు 12.2 ఓవర్లలోనే 170 పరుగులు జోడించి పటిష్ట స్థితికి చేర్చారు. తొలి ఓవర్ నుంచే ఇద్దరూ ధాటిగా ఇన్నింగ్స్ ను ఆరంభించారు. ముఖ్యంగా అభిషేక్ శర్మ అదే పనిగా చెలరేగాడు. రెండో ఓవర్ లో నాలుగు ఫోర్లు బాదడంతో పాటు.. ఐదో ఓవర్ లో 16 పరుగులు వచ్చాయి. వీరిద్దరి ధాటికి పవర్ ప్లే లో సన్ రైజర్స్ వికెట్ నష్టపోకుండా 83 పరుగులు చేసింది.

పవర్ ప్లే తర్వాత వీరిద్దరూ ఇంకా దూకుడు ప్రదర్శించారు. ఈ క్రమంలో అభిషేక్ శర్మ 19 బంతుల్లో.. హెడ్ 29 బంతుల్లో హాఫ్ సెంచరీ చేసుకున్నారు. 10 ఓవర్లో మార్కో జాన్సెన్ బౌలింగ్ లో రెండు సిక్సులు, రెండు ఫోర్లు సఫారీ బౌలర్ కు చుక్కలు చూపించాడు. అప్పటికే మ్యాచ్ సన్ రైజర్స్ చేతుల్లోకి రాగా.. 66 పరుగులు చేసి హెడ్ ఔటయ్యాడు. తర్వాత 40 బంతుల్లోనే సెంచరీ చేసిన అభిషేక్.. మొత్తం 55 బంతుల్లో 14 ఫోర్లు.. 10 సిక్సర్లతో 141 పరుగులు చేసి ఔటయ్యాడు. అప్పటికే సన్ రైజర్స్ విజయం ఖరారు కాగా.. చివర్లో క్లాసన్(21), కిషాన్ (9) మ్యాచ్ ను ఫినిష్ చేశారు. పంజాబ్ బౌలర్లలో ఆర్షదీప్ సింగ్, చాహల్ కు తలో వికెట్ దక్కింది.

టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ ఉప్పల్ లో పరుగుల వరద పారించారు. ఓపెనర్లు ఇచ్చిన అద్భుతమైన ఆరంభానికి తోడు కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్( 32 బంతుల్లో 86:6 ఫోర్లు,6 సిక్సర్లు) చెలరేగడంతో నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 245 పరుగుల భారీ స్కోర్ చేసింది. సన్ రైజర్స్ బౌలర్లలో హర్షల్ పటేల్ నాలుగు, ఇషాన్ మలింగ రెండు వికెట్లు తీసుకున్నారు.

# మేమంతా ఒక్కటే.. విభేదాల్లేవ్

- అందరం కలిసే పనిచేస్తాం
- భూములు అమ్మితేనే సర్కారు నడిచే పరిస్థితి
- రేవంత్ సర్కారుకు కేటీఆర్ సపోర్ట్
- ఆ ఎంపీ ఎవరో బయటపెట్టాలి..?
- కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫైర్



విశాలభారతి, స్టేట్ బ్యూరో: తెలంగాణ బీజేపీలో గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ వ్యవహారం గత కొంతకాలంగా హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. సొంత పార్టీ నేతలను ఉద్దేశించి రాజా సింగ్ తీవ్ర వ్యాఖ్యలు చేయడం రాజకీయంగా దుమారం రేపుతోంది. అంతేకాకుండా హైదరాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా గౌతమ్‌రావును ప్రకటించడంపై కూడా రాజా సింగ్ బహిరంగంగానే వ్యతిరేకించారు. బీజేపీలో సీనియర్ నేతలు, కార్యకర్తలు కనబడటం లేదా అని కూడా ప్రశ్నించారు. ఈ పరిణామాలు రాష్ట్ర బీజేపీలో ఇబ్బందికరంగా మారాయి. అయితే తాజాగా ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టేందుకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ రంగంలోకి దిగినట్టుగా కనిపిస్తుంది. బండి సంజయ్ శనివారం రోజున రాజా సింగ్‌ను కలిశారు. ఎమ్మెల్యే రాజాసింగ్‌తో కలిసి ఆకాశ్‌పురి హనుమాన్ ఆలయంలో బండి సంజయ్ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఇద్దరు నేతలు ఛాయ్ తాగుతూ కాసేపు ముచ్చటించారు. అదే సమయంలో గౌతమ్ రావును అక్కడకు రప్పించి రాజా సింగ్‌తో కరచాలనం చేయించారు. ఈ క్రమంలోనే రాజాసింగ్, గౌతమ్ రావులు పరస్పరం శాలువాలతో సత్కరించుకున్నారు. అదే సమయంలో పార్టీలో ఇబ్బంది లేకుండా చూసుకుంటానని రాజాసింగ్‌కు బండి సంజయ్ హామీ ఇచ్చినట్టుగా తెలుస్తోంది. మరోవైపు పార్టీ లైన్లలోనే పని చేస్తానని రాజాసింగ్ కూడా చెప్పినట్టుగా సమాచారం.అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ... తామంతా ఒకటేనని, తమ మధ్య ఎలాంటి విభేదాల్లేవని చెప్పారు. రాజా సింగ్ ఒక కరుడుగట్టిన హిందువు... హిందూ సమాజంపై జరుగుతున్న దురాగతాలకు వ్యతిరేకంగా తన స్వరం వినిపిస్తారని అన్నారు. త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పారు.కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి కేటీఆర్ చేసిన ఆరోపణలపై కూడా బండి సంజయ్ స్పందించారు. కంచ గచ్చిబౌలి భూముల అంశానికి సంబంధించి బీజేపీ ఎంపీ ఉన్నారని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. కంచ గచ్చిబౌలి భూములు వ్యవహారంలో బీజేపీ ఎంపీ ఉన్నట్టుగా ఆధారాలు బయటపెట్టాలని కేటీఆర్‌కు సవాలు విసిరారు. తప్పు చేస్తే వదలిపెట్టడానికి ఇది బీఆర్ఎస్ కాదని... బీజేపీ క్రమశిక్షణ గల పార్టీ అని పేర్కొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
13.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




# ఘనంగా హనుమాన్ జయంతి వేడుక

**చౌటుప్పల్, విశాలభారతి:**

పట్టణ కేంద్రంలోని పిజీ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆంజనేయస్వామి విజయోత్సవ ఊరేగింపు ర్యాలీ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. పూజ అనంతరము ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాన్ని మున్సిపాలిటీ పరిధిలో విజయోత్సవ ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి వాటి మీద ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షుడు సంద గళ్ళ నాగరాజ్ గౌడ్ కార్యదర్శి ఉడుగు రమేష్ గౌడ్ మరియు బత్తుల విప్లవ గౌడ్ ముగుదాల రమేష్ గౌడ్ రామాలయం కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి గౌడ్ గుజ్జుల సురేందర్ రెడ్డి ఊరు మల్లేష్ గౌడ్ ప్రస్తుతం గంగారాములు కంచరకుంట రామ్ రెడ్డి పాశం సంజయ్ బాబు రామ్ శెట్టి చంద్రశేఖర్ పాల్గొన్నారు.



# ఉచిత టైలరింగ్ శిక్షణ సెంటర్ ప్రారంభించిన మాజీ సర్పంచ్

**నారాయణపేట, విశాలభారతి:**

జిల్లాలోని కోయిలకొండ మండలం కేంద్రంలో 12.04.2025 శనివారం ఓఎమ్ ఐఎఫ్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రం ప్రారంభించారు. గ్రామాలలో ఉన్న పేద,దిగువ,మధ్య తరగతి కి చెందిన 1845 సం గల జోగిని,దళిత,ఒంటరి మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఆర్థికంగా ఎదగాలని మొదటగా 10 మిషన్ల ద్వారా 30 మహిళలకు ట్రైనింగ్ ఇస్తున్నట్లు కో ఆర్డినేటర్ కృష్ణ తెలిపారు. ఉమెన్ డెవలప్మెంట్ ద్వారా మెడికల్ క్యాంపులు కరోనా కష్ట కాలంలో 1500 కు పైగా నిత్యవసర సరుకులు అందించామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో OMIF సంస్థ మండల కో ఆర్డినేటర్ కృష్ణ ,మాజీ సర్పంచ్ ,మండల అధ్యక్షులు కృష్ణయ్య, మాజీ కో ఆప్షన్ మెంబెర్స్ ఖాజ టైలరింగ్ టీచర్ లక్ష్మి , హెల్త్ వర్కర్స్ వర్కర్స్ నాగమణి, లాలమ్మా, స్వాతి, అంజమ్మ, శారదమ్మలతో పాటు 25 మంది టైలరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎల్లమ్మ భౌతికదేహాన్ని సందర్శించిన పిఏసిఎస్ డైరెక్టర్

- పెద్ది కృష్ణమూర్తి గౌడ్

**దేవరుప్పుల, విశాలభారతి:**

మండల కేంద్రానికి చెందిన అనపర్తి ఎల్లమ్మ మరణించగా ఈ రోజు వారి ఇంటికి వెళ్ళి వారి భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులకు ఆర్థిక సాయం అందజేసిన దేవరుప్పుల పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణ మూర్తి గౌడ్. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షుడు ఉప్పుల సాయి ప్రకాష్,మండల యూత్ మాజీ అధ్యక్షుడు ఉప్పుల అనిల్ కుమార్,గ్రామ యూత్ అధ్యక్షుడు తోటకూరి సందీప్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు చింత ఎల్లయ్య,చింత మల్లయ్య,చింత చంద్రయ్య,చింత అంజయ్య,బిక్షపతి,పత్తేపురపు శేఖర్,కారుపోతుల యాకస్వామి,నరేష్,సురేష్,మహేష్,ఆకుల సంతోష్,తోటకూరి మహేష్,చింత కిరణ్,ప్రవీణ్, శోభనబాబు,ఉప్పుల బాబు,అనిల్,సిద్ధు,ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ కాంస్య విగ్రహ ఆవిష్కరణకు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ కు ఆహ్వానం

**దేవరుప్పుల, విశాలభారతి:**

భారత రత్న డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా దేవరుప్పుల మండల కేంద్రంలోని చౌరస్తా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ కాంస్య విగ్రహం ఆవిష్కరించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని బిఆర్ఎస్ నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ కు ఆహ్వాన పత్రికను అందజేసిన దేవరుప్పుల దళిత కమిటీ సభ్యులు. వారి వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షుడు లొడంగి వెంకటేశ్వర్లు, కారుపోతుల భిక్షపతి, తదితరులున్నారు

## సికింద్రాబాద్ లో ఘనంగా హనుమాన్ జయంతి

**సికింద్రాబాద్,విశాలభారతి :**

హనుమాన్ జయంతి సందర్భంగా సికింద్రాబాద్ నియోజకవర్గంలోని వివిధ చోట్ల ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



# వీధి బాలల హక్కులను పరిరక్షించాలి

- అనురాధ కొనికేపూడి

**హైదరాబాద్,విశాలభారతి:**

వీధుల్లో జీవించే బాలల హక్కులు, రక్షణ, అభివృద్ధి కోసం ప్రభుత్వం మరింత చొరవ చూపాల్సిన అవసరం ఉంది" అని పీపుల్స్ కలెక్టివ్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ (PCPC) ప్రతినిధి అనురాధ కొనికేపూడి పేర్కొన్నారు. అంతర్జాతీయ వీధి బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని పలు రెయిన్‌బో హోమ్స్‌లు, బస్తీలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. గతంలో వీధుల్లో జీవించి ప్రస్తుతం ఆశ్రయం పొందుతున్న బాలలతో ముఖాముఖి మాట్లాడి వారి అనుభవాలను ఆసక్తిగా విన్నారు.



“పేదరికం, కుటుంబ విభేదాలు, గృహ హింస, లైంగిక దాడులు వంటి అనేక కారణాల వల్ల వేలాది మంది పిల్లలు వీధుల్లోకి వస్తున్నారు . వీరికి గుర్తింపు పత్రాలు, విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాలు, రక్షణ వంటి మౌలిక అవసరాల కోసం ప్రభుత్వ మద్దతు కీలకంగా అవసరం” అని అనురాధ అన్నారు.

అంతర్జాతీయ స్థాయిలో ఐక్యరాజ్య సమితి (UN) 2012లో ఏప్రిల్ 12వ తేదీన “అంతర్జాతీయ వీధి బాలల దినోత్సవం” గా గుర్తించిందని అంబికా పేర్కొన్నారు. అనురాధ కొనికేపూడి “హైదరాబాద్‌లోని పలు హోమ్స్‌ల్లో బాలలకు ఆధార్ కార్డులు, జనన ధృవీకరణ పత్రాలు, నివాస ధృవీకరణ పత్రాలు వంటి గుర్తింపు పత్రాలు అందించడంలో జిల్లా కలెక్టర్ అనుదీప్, సంక్షేమ అధికారి ఎడ్ల అక్కేశ్వర రావు, జీహెచ్ఎంసి, విద్యా శాఖ అధికారులు, హోమ్స్ మేనేజర్లు, సిబ్బంది అందించిన సహకారానికి ప్రతి ఒక్కరికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు” తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల రక్షణ విభాగపు ప్రొటెక్షన్ ఆఫీసర్ విజయభాస్కర్, యూనిసెఫ్ ప్రతినిధి డేవిడ్, రెయిన్‌బో ఫౌండేషన్ ఇండియా జాతీయ చిల్డ్రన్ ప్రోగ్రాం డైరెక్టర్ శ్రీలత, సిటీ సిబ్బంది క్రాంతి కిరణ్, సమద్, శివ, ఇతర స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, కోఆర్డినేటర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.



# పెద్దమడూర్ అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం

**దేవరుప్పుల, విశాలభారతి:**

మండలంలోని పెద్దమడూరు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం పక్షం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక ఆహార పదార్థాలను చిరుధాన్యాలను ఉపయోగించి, అనుబంధ ఆహార వంటకాలను తయారు చేయడంపై ప్రదర్శన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా కొడకండ్ల ఐసిడిసి, సిడిపిఓ, వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి గర్భిణీలు తీసుకోవాల్సిన ఆహారం ఆకుకూరలు, పండ్లు, తీసుకోవాలి స్థానికంగా దొరికే చిరుధాన్యాలు అయినా రాగులు, జొన్నలు, మినుములు, శనిగలు, గురించి మరియు ఆకుకూరలతో చపాతి, సర్వ పిండి, రాగుల జావా, రాగి లడ్డు, నువ్వులు, పల్లీలు, లడ్డు గురించి చూపించడం, వాటిలో ఉండే ఐరన్ క్యాల్షియం గురించి వివరించారు. పెద్దమడూరు పల్లె దావఖాన డాక్టర్ శ్రీలక్ష్మి గర్భిణీలు బాలింతలు తీసుకోవలసిన టీకాలు ఆరోగ్య పరీక్షల గురించి, తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిసి సూపర్వైజర్ శ్రీదేవి సిడిపిఓ సత్యవతి, పల్లె దావఖాన డాక్టర్ శ్రీలక్ష్మి, ఆశ యాకలక్ష్మి, అంగన్వాడీ ఉపాధ్యాయులు ఉమారాణి, స్వరూపరాణి, శ్యామలీల, ఆయాలు ఎలేంద్ర, పూలమ్మ, గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



# రజతోత్సవ సభకు తరలిరావాలి

- బీఆర్ఎస్ పటాన్ చెరు కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి
- చలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరణ

**పటాన్ చెరు,విశాలభారతి**

ఈ నెల 27న వరంగల్ ఎల్కతూర్తిలో నిర్వహించే రజతోత్సవ సభకు పటాన్ చెరు నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ కోఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి చలో వరంగల్ రజతోత్సవ సభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమలు కానీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తున్నదని విమర్శించారు. కేసీఆర్ పాలనను ప్రజలు మరో సారి కోరుకుంటున్నారని అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బాల్ రెడ్డి, తెల్లాపూర్ మాజీ



సర్పంచ్ సోమిరెడ్డి రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, మాజీ జడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ రెడ్డి, మండలం అధ్యక్షుడు రాజేష్, యూత్ నాయకులు సాయి చరణ్ గౌడ్, మాణిక్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# సికింద్రాబాద్ లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**సికింద్రాబాద్, విశాలభారతి:**

జైశ్రీరామ్ జై హనుమాన్ శ్రీ శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా సికింద్రాబాద్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో హనుమాన్ జయంతి వేడుకలలో కంటెస్టెడ్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి, జనరల్ సెక్రెటరీ మేకల సారంగపాణి పాల్గొన్నారు. డివిజన్ మాజీ అధ్యక్షులు అంబాల రాజేశ్వరరావు ఏర్పాటుచేసిన హనుమాన్ జయంతి వేడుకలలో మొదటి పూజా కార్యక్రమం చేపట్టారు. అనంతరం విశ్వహిందూ పరిషత్ శోభ ర్యాలీలో నియోజకవర్గంలో పాల్గొన్నారు. తుకారం గేట్ హనుమాన్ మందిర్ లో కన్నాభిరామ ఆధ్వర్యంలో పూజ వేడుకలలో పాల్గొనడం జరిగింది తార్నాకలలో కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో శివ ఆంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం జరిగింది. మైలారగడ్డలోని హనుమాన్ వ్యాయామశాల కుమార్ గౌడ్ జలేందర్ రెడ్డి,రమేష్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. సీతాఫల్మండిలోని సురేష్ టాకీస్ వద్ద అజయ్ నాయుడు, సతీష్‌రాజ్, నరహరి పలువురు ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలలో జిల్లా పార్టీ అధ్యక్షుడు భరత్ గౌడ్ తో పాల్గొన్నారు. పార్శి గుట్ట,బ్రాహ్మణ బస్తి వారసిగూడ నామాల గుండు తదితర ప్రాంతాలలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కనకట్ల హరి, అంబల రాజేశ్వరరావు, నరేష్, హనుమంతు ముదిరాజ్ కుమారస్వామి ఆకుల సంపత్ కర్ణాకర్ ముఠా గణేష్ ఈ ఎల్ ప్రతాప్ కుమార్ గౌతమ్ కుమార్, తదితరులు పాల్గొని సికింద్రాబాద్ నియోజకవర్గం లోని ప్రజలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు మేకల సారంగపాణి తెలిపారు. ప్రజలందరికీ సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రత్యేక పూజలు మేకలసారంగపాణి నిర్వహించారు. శోభాయాత్రలో జై శ్రీరామ్ జై హనుమాన్ అని నినాదాలు చేశారు.




# హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఉప్పల

**ఎల్బీనగర్, విశాలభారతి:**

దిల్ సుఖ్ నగర్ లో శివరామ్ గుప్త, హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త, కొత్త పేటలో అపన్న హస్తం ఫౌండేషన్ నికిత సంపత్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ హనుమజ్జయంతి సందర్భంగా అంజనీపుత్రుడైన హనుమంతుడి ఆశీర్వాదంతో ప్రజలకు సకల శుభాలు కలగాలని ప్రార్థిస్తున్నాను. రామ భక్తుడైన హనుమంతుడు మహాశక్తిమంతుడు, సకల జనుల సంక్షేమం కోసం రాముడు చేసిన ధర్మయుద్ధంలో హనుమంతుడి పాత్ర ఎంతో కీలకం. అలాంటి హనుమ మన జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
13.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
5
vishalabharathi Telugu Daily
GENERAL NEWS



# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

▸ అన్నదాన కార్యక్రమం

విశాలభారతి,విద్యానగర్:

స్థానిక విద్యానగర్ మజీద్ లైన్ లోని గణేష్ కిరాణం ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కిరాణం షాప్ నిర్వహకులు సుజాత ప్రవీణ్ దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్థానికులతో పాటు సినీ నటుడు రోషం బాలు, శ్రీరామ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. రామలక్ష్మణ జానకి జై బోలో హనుమాన్ నినాదాలు స్థానికులను ఆకట్టుకున్నాయి. ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నమనీ నిర్వహకులు తెలియజేశారు.



## రైతులందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

పెద్ద అంబర్పేట్, విశాలభారతి:



హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలక మధుసూదన్ రెడ్డి దంపతులు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర ప్రజలు హనుమంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ప్రతి ఒక్కరిపై ఉండాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు చక్కగా పండాలని రైతు సోదరులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకోవడం జరిగిందని తెలిపారు.

# మహానీయుల జీవితాలు నేటి తరానికి స్ఫూర్తి

▸ ఓయూ వీసీ ప్రొ. కుమార్ మొలగరం

విశాలభారతి, ఓయూ:



దార్శానికుల జయంతి ఉత్సవాలలో భాగంగా శనివారం ఉస్మానియా యూనివర్సిటీ, PGRRCDE కాన్ఫరెన్స్ హాల్లో "ఇంక్లూజు ఫ్రేమ్ వర్క్ మెథడాలజీస్ ఫర్ సోషల్ జస్టిస్"(Inclusive frame works for social justice) అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఓయూ వీసీ ప్రొ.ఎం.కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ. బాబు జగజీవన్ రామ్, మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల మహోన్నతమైన త్యాగాలు రేపటి భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా ఉంటాయని, వారు నేటి తరానికి ఇచ్చిన విలువలను కాపాడుతూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మహానీయుల జీవితాలు నేటి తరానికి స్ఫూర్తి అని వారు కొనియాడారు. కార్యక్రమానికి సివిల్ సర్వీస్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ కొండా నాగేశ్వర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఓయూ వీసీ ప్రొ. కుమార్ , రిజిస్ట్రార్ ప్రొ. నరేష్ రెడ్డి,ఓఎస్డీ ప్రొ. జితేందర్ కుమార్ నాయక్, యూజీసీ డీన్ ప్రొ. లావణ్య, కార్యక్రమ కో కన్వీనర్లు డాక్టర్ సమన్నత, డాక్టర్ హమీదాభి, ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ ప్రొ. ఐ.డైజీ, యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ ప్రొ. లింగప్ప, స్టూడెంట్స్ డీన్ ప్రొ. రాజేంద్ర నాయక్, వివిధ విభాగాల అధిపతులు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రారంభ కార్యక్రమం అనంతరం జరిగిన ప్యానెల్ డిస్కషన్ కార్యక్రమంలో HCU ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, ప్రముఖ రచయిత్రి సజయాలు పాల్గొని నేటి కాలంలో రావలసిన అనేక రకాల సంస్కరణల గురించి గుర్తు చేశారు. ఉన్నత విద్యా సంస్థలలో మహనీయుల బోధనలు మరింతగా ముందుకు పోవటం ద్వారా నేటి తరాన్ని తయారు చేయాల్సిన అవసరాన్ని తెలియజేశారు. ప్యానెల్ చర్చ అనంతరం వివిధ అంశాలపై సుమారు 15 మంది పరిశోధన విద్యార్థులు వారి, వారి పాత్ర సమర్పణలు చేశారు. సుమారుగా 200 మంది విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమ వందన సమర్పణను మైనారిటీ సెల్ డైరెక్టర్ డాక్టర్ హమీదాభి సమర్పించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీలోని వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్, డైరెక్టర్స్, కార్యక్రమాల కన్వీనర్లు, కోకన్వీనర్లు, ఈఎంఆర్సి డైరెక్టర్ రఘుపతి విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓయూ జాగ్రఫీ హెడ్‌గా ప్రొ. అనురాధ నియామకం

విశాలభారతి,ఓయూ:



ఉస్మానియా విశ్వవిద్యాలయం, సైన్సు కళాశాల జాగ్రఫీ హెడ్ గా (భూగోళ శాస్రం) ప్రొపెసర్ తుమ్మ అనురాధ నియమితులయ్యారు. ఆమె ఓయూ వీసీ ప్రొ. కుమార్ చేతుల మీదుగా నియమ ఉత్తర్వులు స్వీకరించారు. ఆమె ప్రస్తుతం విభాగం బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ గా (బిఓఎస్ )గా పని చేశారు. గతంలో సీడిసికో ఆర్డినెటర్ గా పని చేశారు.ప్రొ. అనురాధ పలు జర్నలస్, బుక్స్ రాశారు. పలువురు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. విభాగం అభివృద్ధికి కృషి చేస్తానని ప్రొ.అనురాధ అన్నారు. విద్యార్థుల్లో పరిశోధన శక్తికి బాటలు వేస్తు ,వారి ఉపాధి కల్పన కోసం కృషి చేస్తానని చెప్పారు.

# సీనియర్ పాత్రికేయులు నాగరాజు అనారోగ్యంతో మృతి

కూకట్ పల్లి,విశాలభారతి:



వివిధ పత్రికల్లో పలు టీవీ ఛానల్ లలో పాత్రికేయునిగా పని చేసిన సీనియర్ జర్నలిస్టు నాగరాజు అనారోగ్యంతో మృతి చెందాడు.కూకట్పల్లి ప్రాంతానికి చెందిన నాగరాజు గత 40 సంవత్సరాలుగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతూ పలు మీడియా సంస్థల్లో పనిచేశారు.గత నెల రోజుల క్రితం లివర్కు సంబంధించిన వ్యాధితో కూకట్పల్లిలోని రాందేవ్ ఆసుపత్రిలో చికిత్స కోసం నాగరాజు చేరడం జరిగింది.అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన నాగరాజు నెల రోజులపాటు చికిత్స పొందుతూ చివరకు శనివారం తుది శ్వాస విడిచారు.ఆయన మృతి పట్ల కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ కుర్మయ్యగారి నవీన్ రావు,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు,తదితరులు తీవ్ర త్రిగ్భాంతిని వ్యక్తం చేశారు.



# ఇటుక, ఇసుక లారీల యజమానుల సమస్యలు పరిష్కరిస్తాం

▸ మధుయాష్కీ గౌడ్

ఎల్బీనగర్ ,విశాలభారతి:

సీఎం రేవంత్ రెడ్డి సారథంలోని తెలంగాణ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధు యాష్కి గౌడ్ పేర్కొన్నారు. ఆటోనగర్ లోని ఇటుక, ఇసుక లారీల వద్దా వద్దా ఏర్పాటు చేసిన సమావేశంలో మధుయాష్కీ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ.. యువ వికాసం పథకాన్ని నిరుద్యోగులు సద్విని చేసుకోవాలని సూచించారు. సన్న బియ్యం పథకం ప్రజల్లో మంచి ఆదరణ పొందుతుందని పేదల సంక్షేమంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఇసుక ఇటుక లారీల యజమానుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఆటోనగర్ ఇసుక లారీల పార్కింగ్ స్థలం విషయంలో గతంలో కొందరు ఇబ్బందులు పెట్టడానికి ప్రయత్నిస్తే తాను హెచ్చరించి అడ్డుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, జాజుల లింగం గౌడ్, కమిటీ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్ , బుడ్డ సత్యనారాయణ, లారీల అసోసియేషన్ ప్రతినిధులు గుర్జ నరసింహా గౌడ్, జగదీష్ యాదవ్, కిషన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్

పటాన్ చెరు,విశాలభారతి

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పటాన్ చెరు పట్టణంలోని వివిధ కాలనీలలో గల దేవాలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు, విజయోత్సవ ర్యాలీలలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో మాజీ ఎంపీపీ గాయత్రి పాండు ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ విజయోత్సవ ర్యాలీ, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించారు. భగవంతుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, సీఐ వినాయక్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ కుమార్, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, రుద్రారం మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, నరసింహారెడ్డి, వెంకన్న, హనుమాన్ భక్తులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గా బసేటి కార్తీక్

ఉప్పల్, విశాలభారతి:



రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ లో జరిగిన ఎన్నికలలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా బసేటి కార్తీక్ భారీ మెజారిటీ తో గెలుపొందారు. మొత్తం 2329 ఓట్లు పోలవగా సగానికి పైగా 1469 ఓట్లు బసేటి కార్తీక్ కు మద్దతుగా పోలయ్యాయి. ఈ సందర్భంగా బసేటి కార్తీక్ మాట్లాడుతూ ఇంత భారీ మెజారిటీతో గెలిపించిన న్యాయవాదులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. న్యాయవాదులు బసేటి కార్తీక్ ను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



**విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం నుండి నిర్వహించిన వీరహనుమాన్ విజయయాత్ర లో పాల్గొన్న హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డితో పాటు మన్సురా బాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, వివిధ డివిజన్ల బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.**

# రాక్ ఆర్టిస్ట్, ఇస్లావత్ వెంకన్నకు గౌరవ డాక్టరేట్

విశాలభారతి,ఓయూ:



ఉస్మానియా విశ్వవిద్యాలయం డా.బి.ఆర్. అంబేద్కర్ సెంట్రల్ లైబ్రెరీలో కాంట్రాక్టు ఉద్యోగిగా పనిచేస్తున్న ఇస్లావత్ వెంకన్నకు పర్యావరణ పరిరక్షణకు చేస్తున్న అవగాహన కొరకు అయిన చేస్తున్న కృషికి గాను హర్యానాలోని మ్యాజిక్ అండ్ ఆర్ట్ యూనివర్సిటీ వెంకన్నకు గౌరవ డాక్టరేట్ అవార్డుతో సత్కరించింది. హర్యానా రాష్ట్రంలో జరిగిన కార్యక్రమంలో వెంకన్న ఈ గౌరవ డాక్టరేట్ స్వీకరించారు. వెంకన్న ఉస్మానియా విశ్వవిద్యాలయం లో పాటుగా రాష్ట్రంలో పలుచోట్ల రాళ్ళ ఆకృతులకు అనుగుణంగా పక్షుల,జంతువులు, జాతీయ నేతల ఫొటోలు ఆర్ట్ వేసి పలువురు ప్రశంసలు పొందారు.వెంకన్న ను ఓయూ ప్రొపెసర్స్, విద్యార్థులు, సహ ఉద్యోగులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# హనుమాన్ జయంతి వేడుకలకు హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్ పల్లి, విశాలభారతి:



హనుమాన్ జయంతిని పురస్కరించుకొని డా.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శోభయాత్ర కమిటీ సభ్యులు రాజేశ్వరరావుకి ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం బాలానగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ విలేజ్ లో పలు హనుమాన్ ఆలయాలలో ప్రత్యేక పూజలు కార్యక్రమాలను ఆయన నిర్వహించారు.అలాగే సాయి నగర్ దాసరి శంకర్ రెడ్డి,శివాజీ చౌక్ వద్ద ఎర్రోళ్ల కృష్ణ ఆధ్వర్యంలో అన్న సమారాధనలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# గుంతపల్లి గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం

పెద్ద అంబర్పేట్,విశాలభారతి:

అబ్దుల్లాపూర్ మెట్ మండలం, గుంతపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలో ఆలయ కమిటీ మరియు గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు కళ్యాణ వేడుకలు పాల్గొన్న ఇబ్రహీంపట్నం నాయకులు దండెం రాంరెడ్డి,స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అంతటి భూకైలాస్ గౌడ్, మాజీ సర్పంచ్ కరిమాల వెంకటేష్, అంతటి శ్రీనాథ్ గౌడ్, కరిమాల నర్సింగ్ రావు, అంతటి శ్రీనివాస్ గౌడ్, కరిమాల శ్రీనివాస్, అంతటి క్రాంతి గౌడ్, అంతటి సురేష్ గౌడ్, ఎండీ.మన్సూర్ ఖాన్, అంతటి శ్రీశైలం గౌడ్, సూర్వి శంకర్, పండుగుల రాము, కాంటేకర్ రాహుల్, పండుగుల సత్యనారాయణ, మొగుళ్ళ రాంరెడ్డి, దేసారం ఆంజనేయులు గౌడ్, జోగ్రీగల మధుసూదన్ రెడ్డి, ఉసిగారి మధు మరియు గ్రామ ప్రజలు పెద్దలు, యువకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.



# వనజీవి ధన్యజీవి

ఆమనగల్లు,విశాలభారతి:

మన దేశం ఒక ప్రపంచ ప్రకృతి ప్రేమికుడి కోల్పోయిందని సీజర్ వ్యవస్థాపకులు లీల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం వనజీవి మృతి పట్ల సిజిఆర్ బృందం సంతాపం వ్యక్తం చేశారు.పర్యావరణ పరిరక్షణే ప్రాణంగా బతికిన పద్మశ్రీ వనజీవి రామయ్య మృతిపట్ల లీల లక్ష్మారెడ్డి విచారం వ్యక్తం చేశారు. వృక్షో రక్షతి రక్షితః అనే నినాదాన్ని తన శరీరంలో భాగం చేసుకుని, కోటికి పైగా మొక్కలను నాటి, ప్రపంచానికి పచ్చదనం ప్రాముఖ్యతను ప్రచారం చేసిన వనజీవి రామయ్య లక్ష్యం మహోన్నతమైనదన్నారు. మొక్కల పెంపకం కోసం వనజీవిగా మారిన దర్పల్లి రామయ్య జీవితం రేపటి తరాలకు ఆదర్శనీయమని కొనియాడారు. సిజిఆర్ వేలమంది వనజీవి రామాయలను తయారు చేస్తుందని లీల లక్ష్మారెడ్డి గారు పేర్కొన్నారు పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి పట్ల ఎర్త్ సెంటర్ అన్మాస్పల్లి లో పర్యావరణవేత్త తులసి రావు, త్రిపుర ఇండియన్ ఫారెస్ట్ ఆఫీసర్ ప్రసాద్ రావు, ఎర్త్ లీడర్ జ్ఞానేశ్వర్ మొక్క నాటి శ్రద్ధాంజలి ఘటించారు.



# సీఐగా బాధ్యతల స్వీకరణ

ఆమనగల్లు, విశాలభారతి :

కడ్తాల నూతన సీఐగా సిహెచ్ గంగాధర్ శనివారం బాధ్యతలు చేపట్టారు.కడ్తాల సీఐ ఎస్.శివప్రసాద్‌ను సైబర్ క్రైం సీఐగా బదిలీ చేయగా అతని స్థానంలో షామీర్‌పేట ఠాణాలో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న చంద గంగాధర్‌ను కడ్తాల సీఐగా నియమించారు.నూతన సీఐ సిహెచ్ గంగాధర్ మాట్లాడుతూ ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే తమకు సమాచారం అందించాలని కోరారు.ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా సంప్రదించవచ్చని చెప్పారు. ప్రజలతో మమేకమై ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను కాపాడుతానన్నారు. చట్ట విరుద్ధంగా కార్యకలాపాలు నిర్వహించేవారి సమాచారం తనకు అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అనంతరం కడ్తాల్ పోలీస్ స్టేషన్ లో 18 నెలల పాటు విధులు నిర్వహించి అంకితభావంతో పనిచేసిన సీఐ శివ ప్రసాద్ ను వివిధ పార్టీల నేతలు, యువజన సంఘాలు,శాలువా కప్పి సన్మానించారు.



# పేటలో ఘనంగా విజయ హనుమాన్ శోభాయాత్ర

సూర్యాపేట,విశాలభారతి:

ఆంజనేయ స్వామి సీతమ్మ జాడ తెలుసుకొని విజయవంతంగా శ్రీ రాముని సన్నిధికి చేరిన సందర్భం పురస్కరించుకొని శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తహశీల్దార్ రోడ్ లోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయం దేవాలయం నుండి విశ్వహింద్ పరిషత్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సూర్యాపేట పట్టణం పెద్ద ఎత్తున జై శ్రీ రామ్ అంటూ భక్తి శ్రద్ధలతో పుర వీధుల గుండా శోభా యాత్ర నిర్వహించారు. శ్రీ భక్తాంజ నేయ స్వామి దేవాలయం నుండి ప్రారంభ మైన శోభాయాత్ర శ్రీ రామ్ నగర్ లోని శ్రీ విజయాంజనేయ స్వామి ఆలయం వరకు శోభా యాత్ర నిర్వహించారు. అంతకు ముందు ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ప్రత్యేక వాహనం పై ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక తోలకాలకు పాల్పడితే ఎంతటి వారైన చర్యలు తప్పవు

- ఏడూళ్ళ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు

పినపాక, విశాలభారతి :



రాత్రి సమయంలో ప్రజలకు ఇబ్బందులు కల్పించే విదంగా ఎటువంటి కార్యకలాపాలు నిర్వహించిన.. సమయంలో వాహనాల ద్వారా ఇబ్బందులు కల్పించిన చర్యలు తప్పవని ఏడూళ్ళ బయ్యారం సీఐ వెంకటేశ్వర రావు హెచ్చరించారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాత్రి సమయంలో అక్రమంగా ట్రాక్టర్లతో ఇసుకను పెద్దవాగు నుంచి తోలకాలు తోలుతున్న విషయం మా దృష్టికి వచ్చిందని. అక్రమంగా ఇసుక తోలకాలకు పాల్పడితే ట్రాక్టర్లతో పాటు, డ్రైవర్, ఓనర్ లపై కేసు నమోదు తప్పదని హెచ్చరించారు. రాత్రి సమయంలో కొందరు ట్రాక్టర్ యజమానులు మైనర్ పిల్లలకు మద్యం తాపించి అక్రమంగా ఇసుక తోలకాలు తోలిస్తున్నట్లు సమాచారం వస్తుంది.. అటువంటి వాటిని వహించేది లేదని తెలిపారు. రాత్రి సమయంలో అక్రమంగా ఇసుక తోలకాలు తోలితే పోలిసులకు సమాచారం అందించాలని తెలిపారు.

## ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

బాల్కొండ,విశాలభారతి:



బాల్కొండ మండల కేంద్రానికి చెందిన తెడ్డు ముత్యం కంటికి క్యాన్సర్ సోకి చికిత్స అవసరమై నిమ్స్ హాస్పిటల్ లో చేరారు. స్థానిక నాయకులు ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా వారి చికిత్స కొరకు ఆయన రూ.1లక్ష 10వేల ఎల్ఓసిని మంజూరు చేయించారు.శనివారం హైదరాబాద్ లోని నివాసంలో బాధితునికి ఎమ్మెల్యే వేముల ఎల్ఓసి కాపీ అందజేశారు.ఈ సందర్భంగా ఎల్ఓసి మంజూరు చేయించిన ఎమ్మెల్యే వేమలకి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణోత్సవం

- పాల్గొన్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి దంపతులు

పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:





రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పసుమాముల గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ ప్రాంగణంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ కొత్తపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీ సీతారాముల కల్యాణానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.వేద పండితులు వేదమంత్రోచ్చారణల మధ్య కన్నుల పండువగా రాములోరి కళ్యాణం నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవానికి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి దంపతుల తో పాటు మల్ రెడ్డి రామ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ వేడుకలను తిలకించేందుకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. శ్రీ రామనామ స్మరణతో ఆలయం మార్మోగింది. దీంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, వర్షాలు సకాలంలో సమృద్ధిగా కురిసి పాడి పంటలు చక్కగా పండాలని, రైతు సోదరులు సంతోషంగా ఉండాలని స్వామి వారిని వేడుకున్నామని తెలిపారు. అనంతరం నిర్వహించిన అన్నదానంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కళ్యాణోత్సవంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కరాచారి, మాజీ జెడ్పీటీసీ బింగి దేవదాస్ గౌడ్, పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి, హయత్ నగర్ సిఐ పల్స నాగరాజు గౌడ్, ఎస్సైలు వెంకట్ రెడ్డి, లక్ష్మీ నారాయణ,అబ్దుల్లాపూర్మెట్ రైతు సహకార సంఘం అధ్యక్షులు చెగురి భరత్, పెద్ద అంబర్పేట్ మాజీ చైర్ పర్సన్ చెవుల స్వప్న చిరంజీవి, పెద్ద అంబర్పేట్ మాజీ కౌన్సిలర్ సిద్ధాంకి కృష్ణ రెడ్డి,సీనియర్ నాయకులు దండెం రామిరెడ్డి, రైతు సహకార సంఘం డైరెక్టర్ గంట శ్రీనివాసరెడ్డి, మాజీ కోఆప్షన్ మెం బర్ చర్లపల్లి శంకరయ్య గౌడ్,మాజీ కౌన్సిలర్ మనెమ్మ రామలింగం, ఆలయ పాలకమండలి సభ్యులు, పలువురు స్థానిక నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కొండగట్టు అంజన్నని దర్శించుకున్న అనిల్ ఈరవత్రి


బాల్కొండ,విశాలభారతి:

కొండగట్టు పుణ్య క్షేత్రంలో హనుమాన్ జయంతి సందర్భంగా రాష్ట్ర ఖనిజ అభివృద్ధి చైర్మన్ అనిల్ ఈరవత్రి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రతేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆయనను మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు.ఆంజనేయ స్వామి వారి దర్శనం అనంతరం ఆలయ పూజారులు ఆయనకు తీర్థ ప్రసాదలు అందజేశారు.శక్తి, భక్తి,ధైర్యం,సమయస్ఫూర్తికి ప్రతీక అయిన హనుమంతుడి అనుగ్రహం ఎల్లప్పుడూ రాష్ట్ర ప్రజలపై ఉండాలని ఆ స్వామివారిని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జగిత్యాల మున్సిపల్ చైర్మన్ జ్యోతి,నాయకులు ముత్యం రెడ్డి, వెంకటేష్ గౌడ్,సుంకేట్ రవి,ప్రవీణ్,గంగాప్రసాద్,నాగేంద్ర,సుంకరి సురేష్, మనోజ్,అనిల్ పాల్గొన్నారు.



# పరశురామ పురస్కారాన్ని అందుకున్న ముత్యంరాజు గురుస్వామి

సూర్యాపేట,విశాలభారతి:



కేరళ రాష్ట్రానికి చెందిన శ్రీ మలయాళ భగవతి పీఠం, పరశురామ వంశానికి చెందిన ఎస్ ఎస్ ఎస్ డివోషనల్ గ్రూప్, బ్రహ్మశ్రీ శివ నరసింహన్ తంత్రి ఆధ్వర్యంలో శబరిమలలో ఇచ్చిన పరుశరామ పురస్కారాన్ని సూర్యాపేట జిల్లాకు చెందిన అయ్యప్ప సీనియర్ గురుస్వామి రంగు ముత్యం రాజు గురుస్వామి అందుకున్నారు. శబరి మల కన్నెముల గణపతి వద్ద ఆంజనేయు ఆడిటరియంలో అవార్డు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రావెన్కోర్ దేవస్థానం బోర్డు మాజీ అధ్యక్షులు అధ్యక్షులు ఆనంద్ గోపన్, శబరిమల పూర్వ మేల్ శాంతి శంకరన్ నంబూద్రి, శివ నరసింహన్ తాంత్రి, సుబ్రహ్మణ్యం నంబూద్రి ల చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. ముత్యం రాజు గురు స్వామి చేస్తున్న అయ్యప్ప స్వామి దీక్ష వ్యాప్తికి, ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలకు గాను పురస్కరం అందజేశారు. ఈ సందర్భంగా ముత్యంరాజు స్వామి మాట్లాడుతూ శ్రీ పరశురామ నిర్మితమైన శబరిమల శ్రీధర్మ శాస్త్రా వారి సన్నిధి లో శ్రీ అయ్యప్ప స్వామి వారి జన్మ నక్షత్రం పుట్టినరోజు అరట్టు ఉత్సవాల రోజు పరశురాముడు స్థాపించిన శబరిమల దైవ సన్నిధి లోపురస్కారం అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. పరుశరామ పురస్కరంనకు ఎంపిక చేసిన ఎస్ ఎస్ ఎస్ డివోషనల్ గ్రూప్ బ్రహ్మశ్రీ శివ నరసింహన్ తంత్రి కీ కృతజ్ఞతలు తెలిపారు. అవార్డు అందుకున్న ముత్యంరాజు కు పలువురు అభినందనలు తెలిపారు.



# శ్రామిక వర్గ రాజ్యస్థాపనే లక్ష్యం

- జాన్ వెస్లీ సిపిఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శి

సూర్యాపేట,విశాలభారతి:

దేశంలో శ్రామిక వర్గ రాజ్య స్థాపనే లక్ష్యంగా పార్టీ పనిచేస్తుందని, సామాజిక న్యాయ పోరాటాలు బలోపేతం చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 11 నుండి 14 వరకు క్షేత్రస్థాయి వరకు సామాజిక అధ్యయన యాత్రలు చేపడుతున్నామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. శనివారం పట్టణంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి మత,కుల గర్షణలు,మహిళలపై దాడులు పెచ్చరిల్లిపోయాయన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలని, మనువాద,కార్పొరేట్ విధానాలను అనుకూలంగా బిజెపి పనిచేస్తుందని విమర్శించారు. జ్యోతిరావు పూలే 199వ జయంతి నుండి ఈ నెల 14 అంబేద్కర్ వర్ధంతి వరకు పార్టీ ఆధ్వర్యంలో గ్రామీణ స్థాయిలో అధ్యయన యాత్రలు చేస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా కులగణ న చేపట్టాలన్నారు.రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేసి అసెంబ్లీ లో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన దానిపై కేంద్రం పెదవి ఇప్ప డం లేదన్నారు. రాష్ట్రం లో ఉన్న కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలు ఇక్కడ ఒక మాట,అక్కడ ఒక మాట మాట్లాడుతున్నారని విమర్శించారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి ప్రజలపై పెను బారాలు మోపారన్నారు. గ్యాస్ ధరల వల్ల 7300 కోట్ల భారం, పెట్రోల్ ,డీజిల్ వల్ల 73 వేల కోట్ల భారం ప్రజలపై పడిందన్నారు. పెంచిన ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎల్ఐసి, టెలికం,విశాఖ ఉక్కు వంటి అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయాలని చూస్తుందన్నారు. యు సి,ఫార్మా, రామోజీ భూముల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశానికి ముందు మహాత్మ జ్యోతి రావు పూలే విగ్రహానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తో పాటు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగన్న, మల్లు లక్ష్మిలు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు, చెరుకు ఏక లక్ష్మి, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట రెడ్డి, ధనియాకుల శ్రీకాంత్ వర్మ , పులుసు సత్యం, నాయకులు వట్టెపు సైదులు, పోషణబోయిన హుస్సేన్, వజ్జె శ్రీను, యాదగిరి, చినపంగి నరసయ్య, నెమ్మాది శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



# వాక్ఫ్ బోర్డు సవరణ చట్టం బిల్లును ఆపేయాలి

తిరుమలగిరి,విశాలభారతి:

కేంద్ర ప్రభుత్వం వాక్ఫ సవరణ చట్టం బిల్లు అపివేయాలని, బిల్లుకు వేతురేకంగా ముస్లిలకు మద్దతుగా సిపిఐ పార్టీ ధర్నా చేపట్టడం జరిగింది.ఈ ధర్నాలో సిపిఐ మండల కార్యదర్శి ఎస్డి ఫయాజమియా మాట్లాడుతూ వాక్ఫ బోర్డు చట్టం వల్లన ముస్లిం సోదరులకు అన్యాయం జరుగుతుందని, కేంద్ర ప్రభుత్వం వాక్ఫ బోర్డు బిల్లును వెంటనే నిలిపివేయాలి అని, కేంద్ర ప్రభుత్వన్ని కోరారు.ఈ కార్యక్రమం లో తొండ గ్రామ శాఖ కనుక అశోక్. జంపాల శ్రీను. జంపాల మల్లయ్య. ముస్లీమ్ సోదరులు ఎండి జబ్బార్, ఎండి అబ్దుల్ సలీం, ఎస్డి అబ్బాస్, ఎండి శేకిల్, సాదిక్, ఖలీం, జాహద్ అలీ,జహీర్, అల్తాఫ్ బాబర్, సుభాన్, ఎగ్బాల్, సయ్యద్ పాషా, హాఫీజ్ షబ్,రహిమాన్ తదితరులు పాలుగోన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సినిమా

ఆదివారం,
13.04.2025
హైదరాబాద్



cinema updates



## సారంగపాణి జాతకం.. ఓ వారం వెనక్కి

ప్రియదర్శి హీరోగా మోహనకృష్ణ ఇంద్రగంటి తెరకెక్కించిన 'సారంగపాణి జాతకం' సినిమా మరోసారి వాయిదా పడింది. ఈ నెల 18న ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ చిత్రాన్ని వారం ఆలస్యంగా ఈ నెల 25న విడుదల చేయనున్నారు. ఈ విషయాన్ని చిత్ర బృందం శనివారం అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ.. "ఈనెల 18న విడుదల చేయాల్సిన ఈ చిత్రాన్ని బయ్యర్ల సూచన మేరకు, మరిన్ని మంచి థియేటర్ల లభ్యత కోసం 25న విడుదల చేయాలని నిర్ణయించుకున్నాం. '35', 'కోర్ట్' చిత్రాలతో ప్రియదర్శి స్థాయి పెరిగింది. ఆయన ఈ సినిమాతో అందర్నీ వందశాతం అలరిస్తారు. ఇప్పటికే ఫస్ట్ కాపీ సిద్ధమైంది. ఇలాంటి చక్కటి వినోదాత్మక చిత్రం చేసినందుకు గర్వంగా ఉంది" అన్నారు. ఈ సినిమాలో ప్రియదర్శికి జోడీగా రూపా కొడువాయూర్ నటించింది. నరేశ్ వి.కె, తనికెళ్ల భరణి, శ్రీనివాస్ అవసరాల, వెన్నెల కిషోర్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. సంగీతం: వివేక్ సాగర్, ఛాయాగ్రహణం: పీజీ విందా.



## కేరళలో టైగర్ కా హుకుం

"టైగర్ కా హుకుం" అంటూ ముత్తువేల్ పాండియన్‌గా మరోసారి ప్రేక్షకుల్ని అలరించేందుకు 'జైలర్ 2'తో సిద్ధమవుతున్నారు కథానాయకుడు రజనీకాంత్. 'జైలర్'కు సీక్వెల్‌గా నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కిస్తున్న ఈ బహుభాషా చిత్రాన్ని సన్‌పిక్చర్స్ సంస్థ నిర్మిస్తోంది. రజనీకి భార్యగా రమ్యకృష్ణ నటిస్తున్నారు. మిర్నా మేనన్, ఎస్.జె.సూర్య తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా కేరళలో కొత్త షెడ్యూల్ ప్రారంభించుకుంది. దీనిలో భాగంగా ప్రస్తుతం రజనీ, రమ్యకృష్ణ, మిర్నాలపై కుటుంబ నేపథ్య సన్నివేశాలు తెరకెక్కిస్తున్నారు. ఈ షెడ్యూల్‌తోనే రమ్యకృష్ణ ఈ చిత్ర సెట్లోకి అడుగు పెట్టినట్లు సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకుంది. తాను రజనీకి విలన్‌గా నటించిన 'నరసింహ' సినిమా 26ఏళ్ల క్రితం ఏప్రిల్‌లో విడుదలైనట్లు ఈ సందర్భంగా ఆమె గుర్తు చేసుకున్నారు. స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్‌గా ముస్తాబవుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ప్రేక్షకుల ముందుకొచ్చే అవకాశమున్నట్లు ప్రచారం వినిపిస్తోంది. ఈ సినిమాకి అనిరుధ్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.



## ఆ స్టార్ హీరోతో ప్రేమలో పడాలనుంది

అర్జున్ రెడ్డి మూవీతో తెలుగు తెరకు పరిచయమైన షాలినీ పాండే ఫస్ట్ మూవీతోనే నటిగా మంచి మార్కులు కొట్టేసింది. ఆ సినిమాలో షాలినీని చూసి టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ అయిపోతుందనుకున్నారంతా. కానీ షాలినీ పాండేకి మాత్రం అనుకున్నంతగా ఆఫర్లు రాలేదు. సినిమాలు చేసినా చేయకపోయినా షాలినీ నెట్టింట ఫోటోలు షేర్ చేస్తూ అందరికీ టచ్ లోనే ఉంది.అర్జున్ రెడ్డి తర్వాత వరుస పెట్టి సినిమాలు చేస్తుందనుకున్న షాలినీ దాని తర్వాత అప్పుడప్పుడు ఓ సినిమా చేసింది కానీ ఎక్కువ మొత్తంలో అయితే సినిమాల్లో నటించలేకపోయింది. ప్రస్తుతం హిందీలో సినిమాలు చేస్తూ అక్కడ సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న షాలినీ పాండే 2022లో జయేష్ బాయ్ జోర్దార్ సినిమాలో రణవీర్ సింగ్ తో కలిసి నటించి అందరితో మంచి మార్కులు వేయించుకుంది. గత కొన్నాళ్లుగా సాలిడ్ హిట్ కోసం వెయిట్ చేస్తున్న షాలినీ తాజాగా ఓ చిట్ చాట్ లో తనకు ఓ స్టార్ హీరో తో కలిసి నటించాలనున్నట్టు తెలిపింది. ఒక్కరోజైనా ఆ హీరోతో కలిసి వర్క్ చేయాలనుకుందని తన మనసులోని కోరికను బయటపెట్టింది షాలినీ. ఆ స్టార్ హీరో మరెవరో కాదు బాలీవుడ్ అందగాడు రణ్‌బీర్ కపూర్. రణ్‌బీర్ కళ్లల్లో ఏదో మ్యాజిక్ ఉందని, అతడిలో ఏదో మాయ ఉందనిపిస్తుందని, స్క్రీన్ పై అతనితో కలిసి నటించాలనుందని, అతనితో కలిసి ప్రేమలో పడటానికి ఎంతగానో ఎదురుచూస్తున్నట్టు షాలినీ చెప్పకొచ్చింది. మరి రణ్‌బీర్ తో కలిసి నటించాలనే షాలినీ కోరిక తీరుతుందో లేదో చూడాలి. ప్రస్తుతం ధనుష్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఇడ్లీ కడై సినిమాలో షాలినీ కీలక పాత్రలో నటిస్తోంది. తనను చాలా మంది ఆలియా భట్ తో పోలుస్తుంటారని, అలా పోల్చడం తనకసలు నచ్చదని ఈ సందర్భంగా షాలినీ చెప్పకొచ్చింది. ఆలియా భట్ ఎంతో మంచి పెర్ఫార్మర్ అని, ఇండస్ట్రీకి మరో ఆలియా అవసరం లేదని తెలిపింది. తనను నటిగా గుర్తిస్తే చాలని, ఎవరితో పోల్చాల్సిన పన్లేదని షాలినీ పాండే తెలిపింది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.